క్లుప్తంగా

నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకే ఎన్నికలు

తిప్పర్తి: విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి నర్సింహనాయక్ తెలిపారు. సోమవారం తిప్పర్తి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన పోలింగ్‌ను ఆయన పరిశీలించారు. 27మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ అపర్ణ తెలిపారు.

మూసీకి కొనసాగుతున్న వరద

కేతేపల్లి : మూసీ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వస్తున్న వరద ఉధృతి కొనసాగుతోంది. సోమవారం ఎగువ నుంచి మూసీ రిజర్వాయర్‌కు 1,859 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా అధికారులు ప్రాజెక్టు ఒక క్రస్ట్ గేటును పైకెత్తి 1260 క్యూసెక్కుల నీటిని దిగువ మూసీకి వదులుతున్నారు. కుడి, ఎడమ ప్రధాన కాలువల ద్వారా 553 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. సీపేజీ, లీకేజీ, ఆవిరి రూపంలో 70 క్యూసెక్కుల నీరు వృథా అవుతోంది. మూసీ ప్రాజెక్టులో గరిష్ట నీటిమట్టం 645 అడుగులు(4.46 టీఎంసీలు) కాగా.. సోమవారం సాయంత్రం వరకు నీటిమట్టం 643.65 అడుగుల (4.11టీఎంసీలు) నీరు నిల్వ ఉందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

సీపీఎం పాదయాత్ర

నల్లగొండ టౌన్: నల్లగొండ పరిధిలోని నడ్డివారిగూడేనికి రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సయ్యద్ హాశం అన్నారు. సోమవారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించిన పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ ఈఈ రాములుకు వినతిపత్రం అందజేశారు.

నోట్‌బుక్స్ పంపిణీ

నార్కట్‌పల్లి: మండలంలోని ఏపీ లింగోటం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన నరసింహారెడ్డి నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాంరెడ్డి, గడ్డం పశుపతి, బెల్లి లింగయ్య పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు అందజేత

చిట్యాల: మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో గల యూపీఎస్‌లో విద్యార్థులకు హిండస్ ఫార్మా పరిశ్రమ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన స్కూల్ బ్యాగులు, యూనిఫామ్, నోట్ బుక్స్ సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పంతంగి కరుణాకర్‌గౌడ్, ఫార్మా పరిశ్రమ హెచ్ఆర్ సురేష్ అందజేశారు.

భూపాల్ రెడ్డికి నాయకుల శుభాకాంక్షలు



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నల్లగొండ టూటౌన్: మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. తొలుత వివేకానంద విగ్రహం వద్ద భూపాల్ రెడ్డికి పార్టీ కార్యకర్తలు, నాయకులు గజమాలతో సత్కరించారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మాజీమంత్రి జగదీష్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కంచర్ల భూపాల్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఆయనకు జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, నల్లమోతు భాస్కర్‌రావు, గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పరీక్షాప్యాడ్లు అందజేత



పరీక్షాప్యాడ్లు అందుకున్న విద్యార్థులు

నల్లగొండ టూటౌన్: నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం ఆయన సతీమణి రమాదేవి 8వ వార్డు లెప్రసీ హెల్త్ సెంటర్‌లో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పరీక్షాప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనపాల గణేష్, రవినాయక్, రాజు పాల్గొన్నారు.

మట్టి గణేశ్ విగ్రహాలు పంపిణీ

నల్లగొండ: నల్లగొండలోని శివాజీనగర్‌లో సోమవారం వైఆర్‌పీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రవి ప్రసాద్ మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో పారేపల్లి భరత్, యామా కవిత, చంద్రశేఖర్, బండారు ప్రసాద్, లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్: నకిరేకల్‌లో సోమవారం వేణు మిల్ స్టోర్స్ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్స్ యజమానుల చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. స్టోర్ యజమాని బ్రహ్మదేవర వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు విశ్వనాథం, అధ్యక్షుడు కేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకన్న పాల్గొన్నారు.

కూడలిలో కనిపించని సూచికలు



గుడివాడ శివారులో సూచికబోర్డు లేకుండా ఉన్న ఐదు రోడ్ల కూడలి



భాగ్యనగరం శివారులో కూడలి వద్ద..

- కూడళ్లలో ఏర్పాటు చేయని గ్రామాల పేర్లను తెలిపే సూచిక బోర్డులు
- అయోమయానికి గురవుతున్న కొత్తగా వచ్చే వాహనదారులు

కేతేపల్లి: మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే రోడ్లపై ఎదురయ్యే కూడళ్ల వద్ద ఎలాంటి సూచిక బోర్డులు లేవు. దీంతో ఆయా రోడ్లపై కొత్తగా ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని బొప్పారం, గుడివాడ, కాసనగోడు, నకిరేకల్ మండలం వల్లభాపురం, నోముల నుంచి నకిరేకల్‌లోని 65వ నంబరు జాతీయ రహదారిపైకి వీలుగా బీటీ రోడ్డు ఉంది. సూర్యాపేట జిల్లా అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం మండలాలు చెందిన ప్రజలు నకిరేకల్‌కు చేరుకోవాలంటే మూసీ ప్రాజెక్టు మీదుగా ఈరోడ్డుగుండానే ప్రయాణిస్తుంటారు. ఈరోడ్డులో నకిరేకల్ మండలం వల్లాభాపురం, కేతేపల్లి మండలం గుడివాడ గ్రామాల శివారులో వచ్చే ఐదు రోడ్ల కూడలి వద్ద ఎలాంటి సూచిక బోర్డులు లేవు. అదే విధంగా ఉప్పలపహాడ్ నుంచి కొప్పోలు, భీమారం, తుంగతుర్తి, చెర్కుపల్లి గ్రామాలకు వెళ్లే దారిలో భాగ్యనగరం వద్ద ఉనన మూడు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన సూచిక బోర్డుకు ఫ్లెక్సీలు, ప్రచార వాల్ పోస్టర్‌లు అంటించి ఉన్నాయి.

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



మూసీ ప్రాజెక్టు నుంచి మా గ్రామానికి వచ్చే దారిలో ఐదు రోడ్ల కూడలి వద్ద ఎలాంటి సూచిక బోర్డులు లేవు. ఈప్రాంతంపై అవగాహన లేనివారు, కొత్తగా వచ్చిన అధికారులు మాగ్రామానికి రావాలంటే కూడలి వద్ద ఇబ్బంది పడుతున్నారు. దారితప్పి మరో గ్రామానికి వెళ్తున్నారు.

– రాచకొండ గోపి, గుడివాడ

వాహనదారుల ఇబ్బందులు

కూడళ్ల వద్ద గ్రామాల పేర్లను తెలిపే సూచిక బోర్డులు లేకపోవడంతో రాత్రి సమయంలో కొత్తగా వచ్చే వాహనదారులు దారితప్పి ఒక ఊరికి బదులు మరో ఊరికి వెళ్లిన సందర్భాలు అనేకం ఉన్నాయి. గ్రామీణ రోడ్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

భవిష్యత్ అంతా నానో టెక్నాలజీదే

- హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ ప్రొఫెసర్ రాధాకృష్ణన్



సెమినార్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రాధాకృష్ణన్, కళాశాల సిబ్బంది

రామగిరి(నల్లగొండ): భవిష్యత్ అంతా నానో టెక్నాలజీదేనని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి చెందిన కెమిస్ట్రీ ప్రొఫెసర్ రాధాకృష్ణన్ తెలిపారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో జీవశాస్త్రాల విభాగాల ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు –జీవశాస్త్రాల పాత్ర అనే అంశంపై నేషనల్ సెమినార్ నిర్వహించారు. ఈ సదస్సులో ప్రొఫెసర్ రాధాకృష్ణన్ పాల్గొని సెమినార్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రసాయనశాస్త్ర విభాగం ప్రొఫెసర్ రామాచారి, వైస్ ప్రిన్సిపాల్ డా. అంతటి శ్రీనివాస్, సభాధ్యక్షుడు సముద్రాల ఉపేందర్, సదస్సు నిర్వాహకుడు అనిల్ కుమార్, అకాడమిక్ కో ఆర్డినేటర్ రవికుమార్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ప్రసన్నకుమార్, నాగరాజు, బొజ్జ అనిల్ కుమార్, జ్యోత్స్న, అధ్యాపకులు శివరాణి, వెల్దండి శ్రీధర్, భాగ్యలక్ష్మి, మల్లేశం, సుధాకర్, మునిస్వామి పాల్గొన్నారు.

చొల్లేడు వాసికి డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న సైదులు

మునుగోడు: మునుగోడు మండలంలోని చొల్లేడు గ్రామానికి చెందిన నారగోని సైదులు డాక్టరేట్ అందుకున్నారు. బెంగుళూరులోని బెంగళూరు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ ఆశాజ్యోతి ఆధ్వర్యంలో ముకుంద రామారావు సాహిత్యం– ఒక పరిశీలనపై సిద్ధాంత గ్రంథం సమర్పించినందుకుగాను ఆయనకు డాక్టరేట్ దక్కింది.

కేజీబీవీ తనిఖీ



విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న కలెక్టర్

తిప్పర్తి : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ ఆశ్రమ పాఠశాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం సందర్శించారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పరీక్షించారు. అనంతరం వారికి చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృషి, పట్టుదలతో విద్యనభ్యసించి ఉన్నత స్థానాలు చేరుకోవాలని ఆకాంక్షించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ..

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ప్రసవాల సంఖ్యను పెంచాలని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు సూచించారు. ఆమె వెంట డీఈఓ భిక్షపతి, తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ సుధాకర్, ఎంపీఓ జానయ్య తదితరులు ఉన్నారు.

రేషన్ డీలర్లకు కమీషన్ డబ్బులు చెల్లించాలి



నల్లగొండ: కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేస్తున్న రేషన్ డీలర్లు

నల్లగొండ: ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న రేషన్ డీలర్ల కమీషన్ డబ్బులు చెల్లించాలని నల్లగొండ పట్టణ, గ్రామీణ రేషన్ డీలర్లు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం జిల్లా కోశాధికారి కోటగిరి సూర్యనారాయణ మాట్లాడుతూ.. ఈనెల 31లోపు కమీషన్ చెల్లించకపోతే మళ్లీ ఆందోళన చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు సత్తిరెడ్డి, జాఫర్, సముద్రాల యాదయ్య, ఆఫీజ్, జావేద్, కొడదల యాదయ్య పాల్గొన్నారు.

నకిరేకల్: రేషన్ డీలర్లకు పెండింగ్ లో ఉన్న 5 నెలల కమీషన్ డబ్బులను త్వరగా విడుదల చేయాలని కోరుతూ నకిరేకల్‌లో సోమవారం తహసీల్దార్ యాదగిరికి ఆసంఘం మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వారిలో సంఘం మండల, పట్టణ అధ్యక్షులు బచ్చుపల్లి మునీందర్‌రావు, జాఫర్, డీలర్లు ఉన్నారు.

చిట్యాల: గత ఐదు నెలలుగా రేషన్ డీలర్‌లకు రావాల్సిన కమీషన్‌ను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని చిట్యాల మండల రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు అంతటి శ్రీను డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం చిట్యాల తహసీల్దార్ కృష్ణనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్.నర్సింహాచారి, కోశాధికారి రవి, రేషన్ డీలర్ అసోసియేషన్ సభ్యులు గోలి ఆంజనేయులు, రంగయ్య, వెంకటేశ్వరు పాల్గొన్నారు.

మునుగోడు: ఐదు నెలల కమీషన్ డబ్బులు చెల్లించాలని కోరుతూ రేషన్ డీలర్లు సోమవారం తహసీల్దార్ నరేష్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు ఉడుత సైదులు, పద్మ, నాగరాజు, పూల శాలిని, వనం యాదగిరి, తిరుమల్లేష్ తదితరులున్నారు.

పెండింగ్ కమీషన్ విడుదల చేయాలి

గట్టుప్పల్ : రేషన్ డీలర్లకు పెండింగ్‌లో ఉన్న 5 నెలల కమీషన్ డబ్బులు విడుదల చేయాలని కోరుతూ సోమవారం గట్టుప్పల్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ రాములుకు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంక్షేమ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శి మునుకుంట్ల అమృత, ఖమ్మం సంతోష, నరేందర్, వెంకటేశం, బరిగెల రవి, సరోజ, వెంకటయ్య పాల్గొన్నారు.

కేతేపల్లి: రేషన్ డీలర్లకు చెల్లించాల్సిన ఐదు నెలల కమీషన్ డబ్బులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ కేతేపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రేషన్ డీలర్లు సోమవారం తహసీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. వారిలో ఆ సంఘం మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, రేషన్ డీలర్లు పద్మ, శ్రీదేవి, నర్సయ్య, ప్రభాకర్, కిష్టయ్య, మంజుల, వెంకటరత్నం పాల్గొన్నారు.

కట్టంగూర్ : పెండింగ్‌లో ఉన్న రేషన్ డీలర్ల కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలని మండల రేషన్ డీలర్లు సోమవారం కట్టంగూర్ తహసీల్దార్ కార్యాలయంలో డీటీ ఆల్‌బర్ట్ ఫ్రాంక్లిన్‌కు వినతి పత్రం అందజేశారు. వారిలో రేషన్ డీలర్ల మండల కార్యదర్శి కొండ నర్సింహ, ఆకుల సోమేశ్వర్, చింతల శంకర్, నర్సింగ్ లింగయ్య, ఉన్నారు.

కనగల్: పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ పద్మకు వినతిపత్రం అందజేశారు. వారిలో సంఘం మండల అధ్యక్షుడు పోలే సర్వయ్య, గాజుల జయరాజు, ఈదయ్య, కృష్ణయ్య, వెంకన్న పాల్గొన్నారు.

బీపీ మండల్‌కు నివాళి



బీపీ మండల్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దుడుకు లక్ష్మీనారాయణ

నల్లగొండ టౌన్: బీపీ మండల్ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ పట్టణ కేంద్రంలో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి, అలివేణి యాదవ్, వంగూరు నారాయణ యాదవ్, పుట్ట వెంకన్న గౌడ్, గద్దె నాగరాజ్, కర్నాటి మచ్చగిరి పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్: సామాజిక న్యాయ పోరాటంలో తనదైన ముద్ర వేసిన శ్రామికుడు బీపీ మండల్ అని బీసీ సంక్షేమ సంఘం నాయకుడు చక్రహరి రామరాజు అన్నారు. సోమవారం నల్లగొండలోని జ్యోతిబాపూలే భవన్‌లో బీపీ మండల్ చిత్రపటానికి ఆయన నివాళులర్పించారు. కార్యక్రమంలో నేలపట్ల సత్యనారాయణ, నల్ల సోమ మల్లన్న, కాసోజు విశ్వనాథం, శంకర్, గోలి విజయ్‌కుమార్, వాడపల్లి సాయిబాబా, పసుపులేటి సీతారాములు, చొల్లేటి రమేష్, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

కంటి అద్దాల పంపిణీ

చండూరు: కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్యశిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు పల్లె వెంకన్న సోమవారం బంగారిగడ్డ గ్రామంలో కంటి అద్దాలు పంపిణీ చేశారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలి

నల్లగొండ టూటౌన్: ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ ఎంజీయూ కార్యదర్శి మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎంజీ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

చిట్యాల: గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు క్రీడల్లో రాణించాలని జిల్లా విద్యాశాఖ ఫైనాన్స్ అండ్ అకౌంట్ ఆఫీసర్ యోగింద్రనాథ్, చిట్యాల ఎంఈఓ పానుగోతు సైదానాయక్ కోరారు. చిట్యాల మండలం పెద్దకాపర్తిలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ టోర్నమెంట్‌ను సోమవారం ప్రారంభించారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

మర్రిగూడ: మండలంలోని కొట్టాల గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శివన్నగూడ బ్రాంచ్ మేనేజర్ విజయ్ సోమవారం రైతులకు క్రాప్ లోన్ ఇన్సూరెన్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రిషికేషన్, బ్యాంకు మిత్ర కలెట్ల లింగయ్య పాల్గొన్నారు.

భర్త కనిపించడం లేదని ఫిర్యాదు

నల్లగొండ: భర్త కనిపించడం లేదని భార్య నల్లగొండ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. నల్లగొండలోని చైతన్యనగర్ కాలనీలో ఉంటున్న కన్నుమూరి అభిషేక్ తన భార్యకు చండూరు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి సోమవారం ఉదయం వెళ్లాడు. రాత్రి వరకూ తిరిగి రాకపోవడంతో అతడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. వ్యక్తి ఆచూకీ తెలిస్తే 87126 70141 నంబర్‌కు సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.

సీపీఎస్ రద్దు చేయాలి

చిట్యాల: సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో వచ్చేనెల 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం చిట్యాల మండల అధ్యక్షుడు కంచరకుంట్ల సుధాకర్‌రెడ్డి కోరారు. సోమవారం చిట్యాల మండలం పెద్దకాపర్తి, గుండ్రాంపల్లి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లలో మహాధర్నా ప్రచార పోస్టర్‌ను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో కలిసి విడుదల చేశారు.

యూరియా అందించడంలో ప్రభుత్వాలు విఫలం

- సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



నకిరేకల్: వ్యవసాయశాఖ కార్యాలయం ఎదుట ధర్నాలో పాల్గొన్న సీపీఎం నాయకులు



నల్లగొండ టౌన్: ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

నకిరేకల్: రైతుల పంట పొలాలకు సరిపడా యూరియాను అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆరోపించారు. రైతులకు సకాలంలో యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నకిరేకల్‌లోని వ్యవసాయశాఖ ఏడీఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఏడీఏ జానమియాకు వినతిపత్రం అందజేశారు. ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు కందాల ప్రమీల, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, పట్టణ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్: రైతులకు యూరియాను అందుబాటులో ఉంచాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున కోరారు. సోమవారం నల్లగొండ ఏఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కార్యదర్శి నడపరాజు సైదులు, సత్యనారాయణ ఉన్నారు.

నార్కట్‌పల్లి: రైతులకు యూరియాను సకాలంలో అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, చెరుకు పెద్దులు ఆరోపించారు. సోమవారం నార్కట్‌పల్లి వ్యవసాయ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ధర్నా చేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి గౌతమ్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య, దండు రవి, కల్లూరి కంట్ల మహేశ్వర్, నన్నేసాబ్, దండు శంకర్ పాల్గొన్నారు.

తిప్పర్తి: రైతులకు యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నన్నూరి వెంకటరమణారెడ్డి ఆరోపించారు. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మన్నెం భిక్షం, రాములు, ఆకటి లింగయ్య, జంజరాల సైదులు, మంగమ్మ పాల్గొన్నారు.

చిట్యాల: రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో చిట్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కృష్ణనాయక్‌కు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య వినతిపత్రం అందజేశారు.

గట్టుప్పల్ : రైతులకు సరిపడా యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ శ్రీశైలం ఆరోపించారు. సోమవారం గట్టుప్పల్‌లో వ్యవసాయ అధికారిణి రేవతికి సీపీఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వారిలో సీపీఎం జిల్లా నాయకులు చాపల మారయ్య, కర్నాటి సుధాకర్, అచ్చిని శ్రీనివాస్, కర్నాటి వెంకటేశం, పెద్దగాని నరసింహ, రబ్బాని, బుచ్చిరెడ్డి, బాలం నరసింహ ఉన్నారు.

చండూరు: యూరియా కొరత తీర్చాలని సీపీఎం మండల కార్యదర్శి ధనుంజయ్ సోమవారం ఏఓ చంద్రికకు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట సీపీఎం నాయకులు వెంకటేశం, లింగయ్య, శంకరయ్య, వెంకటయ్య, యాదయ్య, నరసింహ, అశోక్, మల్లారెడ్డి తదితరులున్నారు.

మునుగోడు: రైతులకు యూరియా కొరత తీర్చాలని సీపీఎం నాయకులు సోమవారం మునుగోడులో ఏఓ పద్మజకు వినతిపత్రం అందజేశారు. వారిలో ఆ పార్టీ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, నాయకులు యసరాని శ్రీను, వేముల లింగస్వామి, అంజయ్య తదితరులున్నారు.

కేతేపల్లి: రైతుల అవసరాల మేరకు సరిపడా యూరియా సరఫరా చేయాలని సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో కేతేపల్లి పీఏసీఎస్ కేంద్రం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఓ పురుషోత్తంకు వినతిపత్రం అందజేశారు. వారిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు, మండల కార్యదర్శి లూర్థుమారయ్య పాల్గొన్నారు.

మర్రిగూడ: రైతుల ఇబ్బందులను గుర్తించి యూరియా సకాలంలో అందించాలని సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య కోరారు. సోమవారం మర్రిగూడ ఏఓ సాహస్‌కు వినతిపత్రం అందజేశారు. యాదయ్య, రాఘవేంద్ర, కృష్ణయ్య, వెంకటయ్య, యాదయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

యూరియా తిప్పలు



మర్రిగూడలోని రైతు ఆగ్రోస్ వద్ద యూరియా కోసం వేచి ఉన్న రైతులు

మర్రిగూడ: మండల కేంద్రంలోని రైతు ఆగ్రోస్ కేంద్రానికి ఆదివారం 20టన్నుల యూరియా వచ్చింది. విషయం తెలుసుకున్న స్థానిక రైతులు దాదాపు 150 మందికి పైగా వచ్చారు. ఒక్కో రైతుకు ఒకటి, రెండు యూరియా బస్తాలు ఇచ్చినట్లు ఏఓ సాహస్ తెలిపారు.

మేకలు చోరీ చేస్తున్న నలుగురి అరెస్ట్

కట్టంగూర్: రాత్రివేళ మేకలు చోరీ చేస్తున్న నలుగురిని కట్టంగూర్ పోలీసులు అరెస్ట్ చేసి సోమవారం రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ మునుగోటి రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం అర్ధరాత్రి విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై కట్టంగూర్ మండలంలోని నల్లగొండ క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్నారు.సూర్యాపేట నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారును ఆపి తనిఖీ చేయగా.. అందులో నలుగురు వ్యక్తులతో పాటు ఆరు మేకలను గుర్తించారు. వారిని విచారించగా మేకలు చోరీ చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. పట్టుబడిన నలుగురు సూర్యాపేట జిల్లా మోతె మండలం సిరికొండ గ్రామానికి చెందిన కాంపాటి అజయ్‌కుమార్, కాంపాటి హుస్సేన్, మట్టి సురేష్, కోడిశ వంశీకృష్ణగా పోలీసులు గుర్తించారు. వారు సులభంగా డబ్బు సంపాదించేందుకు మేకలు చోరీ చేస్తున్నారని ఎస్ఐ తెలిపారు. వారి నుంచి రూ.30వేల నగదు, కారుతో పాటు మేకలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. గత నెలలో కట్టంగూర్ మండలంలోని చెర్వు అన్నారం గ్రామంలో మూడు మేకలు, పరడ గ్రామంలో నాలుగు మేకలు, సూర్యాపేట జిల్లా చివ్వెంల, నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మేకలు చోరీ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

కట్టంగూర్ : కట్టంగూర్‌లో మంగళవారం విద్యుత్ సరఫరాను ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ హుస్సేన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ పనుల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

రామగిరి(నల్లగొండ): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బోగరి అనిల్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతెపాక లింగస్వామి, మంగలిపల్లి కిషన్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ టూటౌన్: పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, సీనియర్ నేత గోలి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

కనగల్: మండలంలో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో జి.యడవల్లి గ్రామం నుంచి కనగల్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం తహసీల్దార్ పద్మకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, భద్రమ్మ, మండల కన్వీనర్ పాపిరెడ్డి పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో వినతి

నకిరేకల్: ప్రజా సమస్యలను పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్నతరెడ్డి శ్రీదేవి కోరారు. సోమవారం నకిరేకల్‌లో బీజేపీ మండలం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. వారిలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సైదులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో వినతి

నకిరేకల్ పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ అబ్దుల్ రశీద్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, పట్టణ అధ్యక్షుడు గర్రె మురళీమోహన్ పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను తొలగించాలి

నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లిలోని కూరగాయల అంగడి స్థలంలో ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలని కోరుతూ సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ ఉమేష్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు నోముల నాగరాజు, భాస్కర్ రావు, గణేష్ ఉన్నారు.

స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

చిట్యాల: స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మైల నర్సింహ డిమాండ్ చేశారు. సోమవారం చిట్యాల మండల బీజేపీ అధ్యక్షుడు వెంకన్న అధ్యక్షతన తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కృష్ణనాయక్‌కు వినతిపత్రం అందజేశారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

మునుగోడు: తాళం వేసిన ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటనలు ఆదివారం అర్ధరాత్రి మునుగోడు మండల కేంద్రం పరిధిలో జరిగింది. కమ్మగూడెంలో నివాసముంటున్న ఆటో మెకానిక్ బొంత లింగస్వామి ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌లోని తమ బంధువుల ఇంటికి వెళ్లాడు. గుర్తుతెలియని వ్యక్తులు గమనించి ఆదివారం అర్ధరాత్రి లింగస్వామి ఇంటి తాళం పగులగొట్టి లోపలికి వెళ్లి రూ.30వేలకు పైగా నగదు ఎత్తుకెళ్లారు. అదేవిధంగా చీకటిమామిడి గ్రామానికి భీమగాని నర్సింహ కుటుంబం హైదరాబాద్‌లో నివాసముంటుండగా.. అతడి ఇంట్లో సైతం చోరీకి యత్నించి విలువైన వస్తువులు ఏమీ దొరక్కపోవడంతో వెనుదిరిగారు. సోమవారం ఉదయం చోరీ జరిగినట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. బాధితుడు లింగస్వామి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నటుఎస్ఐ రవి తెలిపారు.

ముత్యాలమ్మ రథోత్సవం



రామగిరి (నల్లగొండ): నల్లగొండలోని రామగిరి ముత్యాలమ్మ దేవాలయంలో శ్రావణమాసం బోనాల సందర్భంగా సోమవారం రథోత్సవం నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అర్చకులు ఏలిజాల అంజయ్య, అబ్బగోనిరమేష్ గౌడ్, మణికుమార్, రాము ,వినయ్ కుమార్, ప్రసన్న, చంద్రకళ, సుమలత, పవన్, మానస, కీర్తి, కృష్ణయ్య భక్తులు పాల్గొన్నారు.